ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 01-07-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సంగారెడ్డి జిల్లా , పాశమైలారంలో జరిగిన పేలుడులో మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. వివిధ రంగాల్లో ఉపాధి కల్పించడానికి , సామాజిక భద్రత పెంచడానికి , తయారీరంగం లో ప్రత్యేక ప్రోత్సహాక పథకాన్ని కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది.

3. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే గోదావరి – బనకచర్ల సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

4. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించనున్నట్లు ఎస్.సి. , ఎస్.టి. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలియజేశారు.

**EXPLOSION:**

సంగారెడ్డి జిల్లా, ఇస్నాపూర్ లోని పాశమైలారంలో గల సిగాజీ పరిశ్రమలో జరిగిన పేలుడులో మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం, గాయపడిన వారికి 10 లక్షల రూపాయల సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంత ఎక్కువ మంది ప్రాణాలను బలికొన్న విషాదం రాష్ట్రంలో ఇంతకుముందు ఎన్నడూ జరగలేదని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

**సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి**

మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి సంఘటనా స్థలాన్ని, సహాయక చర్యలను పరిశీలించారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున తక్షణ సహాయం అందించాలని కూడా ఆదేశించారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 36 కు పెరిగింది.

**సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి**

శిధిలాల కింద మరిన్ని మృతదేహాలను వెలికితీసే అవకాశం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది.

**PTC, SR**

**THRC:**

పాశమైలారంలో జరిగిన శక్తివంతమైన పేలుడు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ – సుమోటోగా స్వీకరించి ఈనెల 30 నాటికి అధికారుల నుండి వివరాణాత్మక నివేదికను కోరింది.

**PN**

**RAMCHANDER:**

రాష్ట్ర బిజెపి కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రా మచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్థానంలో రామచందర్ రావు పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. హైదరాబాద్, నాంపల్లి లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శోభా కరంద్లాజే ఎంపిక పత్రాన్ని రా మచందర్ రావుకు అందజేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP లో అపార అనుభవజ్ఞుడైన 66 ఏళ్ల రామచందర్ రావు చట్టపరమైన చతురత, దశాబ్దాల రాజకీయ అనుభవంతో ఈ స్థానానికి వన్నె తెస్తారని భావిస్తున్నారు.

**PN**

**CABINET:**

అన్ని రంగాల్లో ఉపాధి కల్పించడానికి సామాజిక భద్రత అందించడానికి తయారీరంగంపై ప్రత్యేక దృష్టి సారించడానికి – ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. న్యూఢిల్లీలో ఈరోజు మంత్రి వర్గ నిర్ణయాలను మీడియాకు వివరిస్తూ సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్... మొదటిసారి ఉద్యోగులు ఈ పథకం కింద 15 వేల రూపాయల వరకు ఒక నెల వేతనం పొందుతారని చెప్పారు.

**సౌండ్ బైట్ ... అశ్విని వైష్ణవ్**

అదనపు ఉపాధి అవకాశాలు సృష్టించడానికి యజమానులకు 2 సంవత్సరాల వరకు ప్రోత్సాహకాలు ఇస్తారని, తయారీకి రంగానికి మరో 2 సంవత్సరాలు పొడిగించిన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వం యజమానులకు 2 సంవత్సరాల పాటు నెలకు 3 వేల రూపాయల వరకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు.

దేశంలో క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు జాతీయ క్రీడా విధానం – 2025 ను మంత్రివర్గం ఆమోదించిందని కూడా మంత్రి తెలిపారు.

**సౌండ్ బైట్ ... అశ్విని వైష్ణవ్**

**NSD**

**BREAK....**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**ROSHAIAH:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూలై 4వ తేదిన మాజీ ముఖ్యమంత్రి
కె. రోశయ్య జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయించింది. పూర్వ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ అయిన రోశయ్య పుట్టిన రోజును అధికారికంగా జరుపుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు అభ్యర్థించారు.

**PN**

**BANAKACHARLA:**

గత బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలోనే గోదావరి-బనకచర్ల లింక్ ప్రతిపాదనల కు పునాది పడిందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రె డ్డి చెప్పారు. గోదావరి జలాలు , కృష్ణా , పెన్నా నదులకు మళ్లించేందుకు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో , అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చర్చలు జరిపారని ఉత్తమ్ కుమార్ రె డ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఈ సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని మంత్రి వివరించారు. గోదావరి జలాశయాలలో తెలంగాణా నీటి వాటా కాపాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను గట్టిగా ప్రతిఘటించామని అన్నారు.

SDP

**<u>ఆపరేషన్ ముస్కాన్</u>**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -11 కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈరోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ ఆకాశవాణితో మాట్లాడుతూ... 18 ఏళ్ల లోపు వయసు కలిగిన బాల బాలికలను పనిలో పెట్టుకోకూడదన్నారు. జిల్లాలో బాల కార్మికులు కనపడితే ప్రతి పౌరుడు టోల్ ఫ్రీ నెంబర్ 1-0-9-8 కు సమాచారం అందించాలన్నారు.

**సౌండ్ బైట్ .... నజీర్ అహ్మద్**

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం లోని ప్రతీ నియోజకవర్గంలో రెండు. మూడేళ్ళలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించనున్నట్లు ఎస్.సి. , ఎస్.టి. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలియజేశారు. ఆయన ఈరోజు హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ... సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్, షూస్ లకు సంబంధించింది త్వరలోనే టెండర్లు పిలుస్తామని రాబోయే రోజుల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ విషయంలో ఆలస్యం జరగకుండా చూస్తామనీ హామీ ఇచ్చారు.

పిఎన్

**WEATHER:**

రాష్ట్రంలో అనేక చోట్ల ఉరములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి

కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్ జిల్లాలో ఈరోజు విస్తారంగా వర్షాలు కురిసాయి. గత 24 గంటల్లో భీంపూర్ మండలంలో 24.8 మిల్లీ మీటర్లు, ఆదిలాబాద్ లో 22.4 మిల్లీ మీటర్లు, ఇంద్రవెల్లిలో 17.8, మావలలో 17.6, ఉట్నూర్ లో 15.4, గుడిహత్నూర్ లో 14.4, ఇచ్చోడలో 14.2, తలమడుగులో 13.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

పిటిసి, మంచిర్యాల

**PN**

**నాగార్జున సాగర్ కు భారీగా వరద నీరు**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తోంది. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తుండటంతో క్రస్ట్ గేట్ల ద్వారా శ్రీశైలంకు లక్షా 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

**పిటిసి, నల్లగొండ**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 1st JULY, 2025**

**SDP:HR** **(Released at 16:35)** **PAGE NO: 01**

**RAMCHANDER:** Former MLC Naraparaju Ramchander Rao was unanimously elected the new president of the Telangana BJP today. Rao has replaced Union Coal Minister Kishan Reddy as Party’s State president. National election returning officer Shobha Karandlaje declared Ramchander Rao as the new president of the Telangana BJP at State party headquarters at Nampally in Hyderabad. Ramchander Rao was the only one who filed nomination yesterday, clearing the path for his uncontested elevation to the post. Veteran of the Akhil Bharatiya Vidyarthi Parishad (ABVP), the 66-year-old Ramchander Rao brings to the position a rare

combination of ideological clarity, legal acumen, and decades of political experience. PN 10

**EXPLOSION:** Chief Minister Revanth Reddy today instructed officials to provide compensation of one crore rupees to families of the workers who died in the blast at Sigachi Industries in Pashamylaram at Isnapur in Sangareddy district. Directions were issued to give 10 lakh rupees to those several injured. He said that never before the State witnessed a tragedy that claimed so many lives and action would be taken on those responsible. The Chief Minister has ordered a thorough inquiry into the tragic incident. **(SB)** Of the 143 people who were working there at the time of the explosion, 44 were declared dead till this evening. The Chief Minister said that directions were issued to conduct periodical inspections at companies to avoid such incidents. **(SB)** He along with Ministers Damodar Raja Narsimha, Vivek Venkatakswamy, Sridhar Babu, P Srinivas Reddy inspected the site and the rescue operations. He has also directed officials to provide 1 lakh rupees each to the families of the workers who died and 50,000 rupees each to the injured towards immediate relief. This is for immediate relief and not compensation. The death toll in the blast at Sigachi Industries Pvt. Ltd., inPashamylaram industrial area in Sangareddy district has raised to 44, with Area Hospital, Patancheru, continuing to receive charred remains of victims throughout the night. Hospital authorities fear the toll may increase further as more bodies are expected to be recovered. Nearly 24 hours after the deadly blast, search operations are still underway both at the site and in nearby areas for 12 individuals who remain missing. An official Swamy Goud from Sangareddy police said DNA tests were conducted on around 40 bodies for identification that were charred beyond recognition. Another 34 workers are currently under medical treatment in various hospitals across the region. PTC/SR 24



**AFCS:** The State government is planning to extend digital payment for purchase of tickets in RTC buses to the entire State. The ease of digital payments and touch-and-go ticketing under Automatic Fare Collection System (AFCS) in Hyderabad. Plans are afoot to make it available in other places in the state. The tickets issued under free-travel scheme are being termed as zero-fare tickets. State Transport minister Ponnam Prabhakar said special machinery would also be arranged for the purpose. He said RTC has issued 191 crore zero-fare tickets under Mahalakshmi free-travel scheme saving women approximately 6,300 crore rupees. PN 8

**THRC:** Telangana Human Rights Commission (THRC) has taken suo-motu cognizance of powerful explosion at Pashamylaram and sought a detailed report

from officials by July 30. The Commission took a serious note of alleged lapses in industrial safety and violations of workers' rights. It gave notices to authorities concerned including District Collector, Commissioner of Labour, Director General of Fire Services and Superintendent of Police. PN 6

**ROSAIAH:** Telangana government has decided to celebrate the birth anniversary of former Chief Minister K Rosaiah as State function every year in befitting manner on July 4. Accordingly, all the district Collectors are requested to celebrate the birthday of Rosaiah, who was Chief Minister of erstwhile Andhra Pradesh and former Governor of Tamil Nadu and Karnataka. The Youth Advancement Tourism and Culture department is designated as nodal department and shall take necessary further action in the matter. An order to this effect was issued by the Chief Secretary Ramakrishna Rao. PN 8

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at many places over Telangana. A yellow alert has been issued. Heavy rain Very likely to occur at isolated places in the districts Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nizamabad, Nirmal, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Medak, Kamareddy of Telangana. Thunderstorm accompanied with Lightning Very likely to occur at isolated places in the districts all of Telangana. Strong surface winds very likely to prevail at isolated places in ALL districts of Telangana. PN 8



**CABINET:** Union Cabinet has approved the employment-linked incentive scheme to generate employment and provide social security across all sectors, with special focus on the manufacturing sector. Briefing media about the Cabinet decisions in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, first-time employees will get one month’s wage up to 15 thousand rupees under the scheme. **(S/B- Ashwini Vaishnaw)** He said employers will be given incentives for a period of up to two years for generating additional employment, with extended benefits for another two years for the manufacturing sector. The Minister said, the government has decided to incentivise employers, up to three thousand per month for two years. The Minister informed National Sports Policy 2025 has also been approved to transform the country’s sporting landscape and empower citizens with sporting activities. **(S/ B- Ashwini Vaishnaw) NSD 12**

**DIGITAL INDIA** Prime Minister Narendra Modi has said that Digital India has become a people’s movement and is central to building an Aatmanirbhar Bharat and making India a trusted innovation partner to the world. In a blog

marking ten years of the Digital India programme, He said India is moving from digital governance to global digital leadership and from India-first to India-for-the-world. Modi wrote that while decades were once spent doubting the ability of Indians to use technology, this mindset has changed. Similarly, he noted that instead of believing technology would deepen inequality, it is now being used to bridge the gap between the haves and the have-nots. NSD 9

**BANAKACHARLA:** The State Irrigation department led by Minister for Irrigation Uttam Kumar Reddy gave a PowerPoint presentation on the Polavaram-Banakacherla Link Project being taken up by the Andhra Pradesh government to the MLAs, MLCs, MPs, and other public representatives this evening. The presentation was held at Jyotirao Phule Praja Bhavan. Chief Minister Revanth Reddy, Deputy Chief Minister Bhatti Vikramarka and their Cabinet colleagues attended the presentation. The presentation explained facts about the project planned by Andhra Pradesh government to the invitees. PN 8



**OLD CITY:** The process of land acquisition for metro rail in Old City of Hyderabad has picked up in various localities. For the purpose of road widening, marking of properties for demolition is going on. Many properties have also been demolished. The project aims to improve connectivity in the region from MGBS to the Chandrayangutta Metro corridor. For metro rail in Old City of Hyderabad, over 300 properties have been affected. DESK(URDU) 6

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy announces compensation of one crore rupees to families of workers died in the blast at Sigachi Industries in Pashamylaram in Sangareddy district. Death toll rises to 44.
2. Union Cabinet approves the employment-linked incentive scheme to generate employment and provide social security across all sectors.
3. Former MLC Naraparaju Ramchander Rao unanimously elected the new president of the Telangana BJP today.
4. Prime Minister Narendra Modi says Digital India has become a people's movement and is central to building an Aatmanirbhar Bharat.

**ORDER**

EXPLOSION – THRC - CABINET – RAMCHANDER -

**BREAK**

ROSAIAH - BANAKACHARLA – DIGITAL INDIA – WEATHER — AFCS – OLD CITY – OTHER ITEMS IF ANY....